మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు వడ్లపల్లి చంద్రారెడ్డి

కాంగ్రెస్‌ను వీడి.. బీఆర్ఎస్‌లోకి చంద్రారెడ్డి

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సమక్షంలో చేరిక

గుడిపల్లి, నవంబర్ 17: పీఏపల్లి మండలానికి పదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించిన సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ వడ్లపల్లి చంద్రారెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. గులాబీ కండువా కప్పి మంత్రి జగదీశ్‌రెడ్డి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. దేవరకొండ బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ గెలుపునకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు గోపాల్‌గౌడ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ చేరవేయాలి

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 17: బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ఇంటింటికీ చేరవేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దామరచర్ల మండలానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ఓట్లను అభ్యర్థించాలని సూచించారు. గెలుపే లక్ష్యంగా ప్రచారం ముమ్మరం చేయాలని కోరారు. సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, జడ్పీటీసీ ఆంగోతు లలితాహతీరాం, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎంపీపీ శ్వేతారవీందర్‌రెడ్డి

నాంపల్లి, నవంబర్ 17: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడే పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా పారిశుధ్య సమస్య ఏర్పడకుండా చూడాలన్నారు. అంతకు ముందు వివిధ శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో ఎంపీడీఓ సురేశ్‌కుమార్ వివిధ శాఖల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రైల్వే ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

రైల్వే ఎస్ఈ సాయిరాం

మాడ్గులపల్లి, నవంబర్ 17: రైల్వే ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైల్వే ఎస్ఈ సాయిరాం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజలకు రైల్వే ప్రయాణంపై అవగాహన కల్పించారు. రైల్వే ట్రాక్‌ల వెంట సెల్ఫీలు దిగడం, రైల్వే గేటు వేసినప్పుడు ట్రాక్‌ను దాటడం చేయకూడదన్నారు. రైల్వే ట్రాక్ వెంట పశువులను తిరగనీయ రాదని సూచించారు. అలా చేస్తే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట అధికారులు రవిశంకర్, మోహన్‌రావు, రామచందర్‌రావు, గిరిబాబు, వెంకన్న ఉన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నాంపల్లి, నవంబర్17 : మునుగోడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసే ఇతర పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నాంపల్లి మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోగుల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 50 మంది యువకులు, తుంగపాడు గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కడారి శ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. అందుకే వారంతా బీఆర్ఎస్‌కే మద్దతు తెలుపుతున్నారని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను మరో మారు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోగుల వెంకటరెడ్డి, దండిగ సాలయ్య, పోగుల మల్లారెడ్డి, కసిరెడ్డి కృష్ణ, ఉప్ప సర్పంచ్ పచ్చిపాల ఆంజనేయులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పుల్కరం వెంకటయ్య, మాజీ సర్పంచ్ దండిగ చంద్రయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ మేకల దేవేందర్, కొమ్ము నర్సింహ, నరేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

మునుగోడు : మండల కేంద్రానికి చెందిన పలు కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో యరసాని సైదులు, రాజు, సందీప్, నర్సింహ, మహంకాళితో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బండ పురశోత్తంరెడ్డి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, బీసం మల్లేశ్, రావిరాల కుమారస్వామి, ఐతగోని విజయ్, యాస రాణీ దినేశ్, నకిరేకంటి వెంకన్న, పోలే రాజు పాల్గొన్నారు.

ప్రజల కోసం పని చేసే పార్టీని గెలిపించాలి

- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాయిని శేఖర్‌రెడ్డి

నాంపల్లి : చిట్టంపహాడ్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాంపల్లి, నవంబర్ 17: ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పార్టీ సీనియర్ నాయకుడు నాయిని శేఖర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని చిట్టెంపాడ్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రమణారెడ్డి, ఉగ్గపల్లి వెంకటయ్య, బి.కొండల్, కాశయ్య, మొగ్గదాల యాదయ్య, బల్లెం వెంకటేశం, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, కోరె సత్యనారాయణ, యాదయ్య పాల్గొన్నారు.

లక్కారంలో నాయకుల ప్రచారం

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. గడప గడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. మూడోసారి సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే మరిన్ని పథకాలు ప్రజలకు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కానుగు బాలరాజు, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, చుక్క యాదయ్య, గుండెబోయిన ఆంజనేయులు యాదవ్, దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, దేశట్ల వెంకటేశ్, బాలకృష్ణ, విజయ్, అంజయ్య, గోరెమియా, జంగయ్య పాల్గొన్నారు.

కూసుకుంట్లను గెలిపించాలని..

మునుగోడు: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని లక్ష్మీదేవిగూడెంలో ఎంపీపీ కర్నాటి స్వామి ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, బీసం మల్లేషం, పందుల శ్రీను, రావిరాల కుమారస్వామి, లింగస్వామి, పాపయ్య, పోలే రాజు పాల్గొన్నారు.

అంతంపేటలో...

గట్టుప్పల్ : అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు శుక్రవారం మండలంలోని అంతంపేట, సోమరాజుగూడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నేనావత్ బంతిలాల్, మాజీ ఉప సర్పంచ్ వీరమళ్ల రాజు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఐతరాజు హనుమంతు, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు సుర్గి సందీప్‌యాదవ్, స్వామి, శంకర్, రాజు పాల్గొన్నారు.

మునుగోడు : లక్ష్మీదేవిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్

చౌటుప్పల్: లక్కారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

23 వరకు పింఛన్లు పంపిణీ

చందంపేట, నవంబర్ 17: మండలంలోని ఆసరా పింఛన్ దారులకు ఈనెల 23వ తేదీ వరకు పోస్టాఫీస్‌లో పింఛన్ డబ్బులను పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ రాములునాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసరా పింఛన్ల కింద వృద్ధాప్య, వితంతు, వికలాంగు, చేనేత, కల్లుగీత, ఒంటరి మహిళ పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

తైక్వాండోలో చండూరు క్రీడాకారిణి ప్రతిభ

చండూరు, నవంబర్17: జిల్లా కేంద్రంలోని ఇం డోర్ స్టేడియంలో గురువారం జరిగిన స్కూల్ గేమ్స్ సెలక్షన్స్‌లో చండూరుకు చెందిన బోనగిరి అన్వి సహస్ర తైక్వాండోలో ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించింది. క్రీడాకారిణి అన్వి సహస్రను శుక్రవారం చండూరు సీఐ వెంకటయ్య అభినందించారు. కార్యక్రమంలో కోచ్ నాగిళ్ల రమేశ్, జిల్లా తైక్వాండో సెక్రటరీ సీహెచ్ ఏకస్వామి, అధ్యక్షుడు గోలి అమరేందర్‌రెడ్డి, జయసింహ పాల్గొన్నారు.